www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 30 ఏప్రిల్ 2025

5

తూర్పుగోదావరి



బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

బాల్య వివాహాల నిర్మూలనపై నారాయణపురం ఎలిమెంటరీ స్కూలు, నెహ్రూ నగర్ ఎలిమెంటరీ స్కూలు, శారద నగరం ఎలిమెంటరీ స్కూలులో కిశోర బాలికలకు మంగళవారం ఐసిడిఎస్ అధికారులు అవగాహనా సదస్సులు నిర్వహించారు. చైల్డ్ మ్యారేజ్ నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. బాల్యవివాహాల వల్ల మానసికంగా, శారీరకంగా నానా ఇబ్బందులకు గురవుతారాన్నరు. బాల్య వివాహం జరిపించే వారు, తల్లిదండ్రులు, అందరూ శిక్షార్హులేనన్నారు. 18 ఏళ్ల నిండే వరకూ వివాహం చేసుకోరాదన్నారు. చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు అన్ని విధాలా కృషి చేయాలని విద్యార్థినులు పిలుపునిచ్చారు.

మధుర ఫలం... విష తుల్యం

- కార్బైడ్‌తో మాగబెట్టి మామిడి విక్రయాలు
- మార్ట్‌లు, హోల్‌సేల్ మార్కెట్లలోనే అధికం
- వ్యాపారుల ఇష్టారాజ్యం
- పట్టించుకోని అధికార యంత్రాంగం



ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

మధుర ఫలం విషతుల్యం అవుతుంది. వ్యాపారుల అత్యాశ మామిడి పండ్ల ప్రియులను అనారోగ్యాలపాల్జేస్తుంది. కార్బైడ్‌తో మాగబెట్టి సొమ్ము మూటగట్టుకుంటూ.. ప్రజారోగ్యాన్ని పక్కన బెడుతున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఫలితంగా ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నారు.

మామిడి పళ్ల సీజన్ వచ్చేసింది. అమ్మకాలు ప్రారంభమయ్యాయి. ఎక్కడ చూసినా అవే దర్శనమిస్తున్నాయి. రాజమహేంద్రవరం నుంచి తుని వెళ్లే జాతీయ రహదారి వెంబడి మామిడి పళ్ల విక్రయాలు జరుగుతున్నాయి. చూస్తే నోరురేలా నిగనిగలాడుతున్నాయి. పండ్లలో ఉండే విటమిన్లతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వైద్యులు చెబుతుంటారు. దీంతో మామిడి పళ్లను తినడానికి చాలా మంది ఆసక్తి చూపుతున్నారు. అయితే ధనార్జనే లక్ష్యంగా కొంతమంది వ్యాపారులు వాటిని మాగబెట్టేందుకు రసాయనాలను వినియోగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2012లో నిషేధించిన కార్బైడ్‌తో మాగబెడుతున్నారు. అయినా సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఏటా మార్కెట్లలో అవే దర్శనమిస్తున్నాయి.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తుని, తొండంగి, జగ్గంపేట, పెద్దాపురం, పిఠాపురం, శంఖవరం, ప్రత్తిపాడు, కోరుకొండ, రాజానగరం తదితర మండలాల్లో సుమారు 38 వేల ఎకరాల్లో మామిడి తోటలు సాగవుతున్నాయి. ఏటా దాదాపు 70 వేల మెట్రిక్ టన్నుల పళ్లదిగుబడి వస్తున్నట్లు అంచనా. అయితే ఈ ఏడాది అననుకూల పరిస్థితులు నెలకొనడంతో 40 శాతం దిగుబడులు తగ్గాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మామిడికి డిమాండ్ బాగా పెరిగింది. పళ్లలో బంగినపల్లి, రసాలు, కొబ్బరి మామిడి, సువర్ణరేఖ రకాలు ఎక్కువగా అమ్మకాలు జరుగుతున్నాయి.

కార్బైడ్ రసాయనం వినియోగం

మామిడి కాయలను చెట్ల పైనే పక్వానికి వచ్చే వరకు ఉంచితే ఆ పండ్లు మధురంగా ఉండడంతో పాటు ఆరోగ్యాన్ని ఇస్తాయి. అలా కాకుండా గడ్డిలో మాగ పెట్టినా కుడా ఆపండ్లు రూచిగానే ఉంటాయని రైతులు చెబుతున్నారు. కానీ గడ్డిలో పెట్టి పండించాలంటే 3 నుంచి 5 రోజుల సమయం పడుతుంది. దీంతో కొందరు వ్యాపారులు, మధ్య దళారులు ప్రజల ఆరోగ్యాలను ఫణంగా పెట్టి కార్బైడ్ రసాయనాన్ని విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. వాటిని తినడం వలన ప్రజలు వివిధ రకాల వ్యాధులు గురవుతున్నారు. కొందరు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. మామిడి పళ్లను ఎక్కడ చూసినా నోరూరుతోంది. ఈ సీజన్లో బంధవులు, స్నేహితులకు మంచి రకం పళ్ళను ఏటా పంపుతుంటాము. అయితే నిషేధిత రసాయనాలు వాడుతుండడం వలన కొనుగోలు చేయాలంటే బయపడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల పర్యవేక్షణ కరువు

మామిడిపండ్ల సీజన్ మొదలైంది. అప్పుడే మార్కెట్లోకి రసాయనాలతో మగ్గపెట్టిన పండ్లు విచ్చలవిడిగా వస్తున్నాయి. అయితే ఆహార భద్రతాధికారుల పర్యవేక్షణ మాత్రం కొరవడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తూతుమంత్రంగా మాత్రమే తనిఖీలు నిర్వహిస్తున్నారని సిటీజన్స్ తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. విషపూరితమైన పండ్లను తిని రోగాలపాలవుతున్నా అధికారులు వ్యాపారులు ఇచ్చే మామూళ్ల మత్తులో జోగుతున్నారని ధ్వజమెత్తుతున్నారు. నిబంధనలు అతిక్రమిస్తున్న వారిపై ప్రారంభంలోనే చర్యలు తీసుకోవాలని అంతా కోరుతున్నారు.

రోగాలు వ్యాప్తి చెందుతాయి

కార్బైడ్ రసాయనాలతో మాగపెట్టిన మామిడి పండ్లను తినడం వలన దీర్ఘకాలిక రోగాలు వ్యాప్తి చెందుతాయి. ఈ మామిడి పళ్లను తీసుకున్నవారికి తొలుత కడుపు నొప్పి, ఆ తర్వాత గ్యాస్టిక్ సమస్య, విరేచనాలు, వాంతులు మొదలవుతాయి. చివరకు మనిషి తీవ్ర అనారోగ్యం పాలవుతారు.

-డాక్టర్ విఠల్, ప్రముఖ సీనియర్ వైద్యులు, జిజిహెచ్ సూపరింటెండెంట్

రోగాలు వస్తే ఎవరు బాధ్యులు

ఈ సీజన్లో మామిడి పళ్లు తినడం వలన ఆరోగ్యానికి మంచిదే. అయితే పక్వానికి త్వరగా రావడం కోసం రసాయనాలు వినియోగిస్తున్నందు వలన అనారోగ్యానికి గురవుతున్నారు. ఎవరైనా ఆస్పత్రులపాలయితే ఎవరు బాధ్యత వహిస్తారు. దీనిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి.

ఎన్. సూర్యనారాయణ, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు

కాల్షియం కార్బైడ్ నిషేధం

మామిడి పళ్లు పక్వానికి రావడం కోసం వాడుతున్న కాల్షియం కార్బైడ్‌ను ప్రభుత్వం నిషేధించింది. ఇథిలీన్ గ్యాస్ వాడకంపై నిత్యం గ్రామాలలో రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఎవరైనా కాల్షియం కార్బైడ్ రసాయనాన్ని ఉపయోగించిన పళ్ళను అమ్మితే చట్ట పరమైన చర్యలకు గురవుతారు.

-నేతల మల్లికార్జునరావు, జిల్లా ఉద్యాన శాఖాధికారి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు

నీట్‌గా నిర్వహణకు చర్యలు

సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

నీట్ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని చర్యలూ తీసుకోవాలని జెసి చిన్నరాముడు అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని జెసి చాంబర్‌లో నీట్ ఎగ్జామ్స్‌పై సమన్వయ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ నీట్-2025 పరీక్షలు మే 4న ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయన్నారు. ఈ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 8 కేంద్రాల్లో 2,760 మంది అభ్యర్థులు నీట్ పరీక్ష రాయనున్నట్టు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, ఆన్సర్ స్క్రిప్ట్ బండిల్స్ రవాణా సమయంలో తగిన బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం కల్పించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. అందుకు అనుగుణంగా పోలీసు అధికారులతో సమన్వయం చేసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. నీట్ పరీక్షలు నిర్వహించే పరీక్ష కేంద్రాల వద్ద మే నెల మూడు, నాలుగు తేదీల్లో ఇంటర్నెట్, జిరాక్స్ షాపులు మూసివేసేలా చర్యలు చేపట్టాలన్నారు. నీట్ ఎగ్జామ్స్ నిర్వహించే పరీక్ష కేంద్రాల వద్ద నిరంతరంగా విద్యుత్ సరఫరా ఉండాలని అధికారులు ఆదేశించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్ని బస్ స్టేషన్‌ల నుంచి సంబంధిత పరీక్షా కేంద్రాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. దయం ఎనిమిది గంటల నుండి ఒంటి గంట వరకు, సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు బస్సులు తిరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు వైద్య సహాయం అందించడానికి పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ కిట్లు, ఒఆర్ఎస్ ప్యాకెట్లతో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఫైర్ సేఫ్టీ సర్వీసు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ టి.సీతా రామమూర్తి, నోడల్ ఆఫీసర్, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ జి.విజయలక్ష్మి, డిసిహెచ్ఎస్, విజయలక్ష్మి, జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎం.మార్టిన్‌లూథర్‌కింగ్, డిపిఒ వి.శాంతామణి, తహశీల్దార్ పాపారావు పాల్గొన్నారు.

1 నుంచి వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి - నల్లజర్ల

మే 1 నుంచి మే 31 వరకు ఉచిత వేసవి శిక్షణ శిబిరం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో, పార్ట్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ, లయన్స్ క్లబ్, వాసవి క్లబ్ దూబచర్ల వారి సహకారంతో నిర్వహించనున్నట్టు యోగాసనా చార్యులు మిత్ర రాజారావు తెలిపారు. యోగ, చెస్, వాలీబాల్‌లో శిక్షణ ఇస్తామన్నారు. వివరాలకు 9492123401, 9963228040, 94903 50035 నెంబర్లకు సంప్రదించాలని పార్ట్ ఇండియా జాతీయ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు తెలియజేశారు.

ఉపాధి కూలీకి పాము కాటు

సీతానగరం : ఉపాధి పనులు చేస్తున్న ఇనగంటి వారి పేటకు చెందిన కానేటి శాంతమ్మ మంగళవారం పాము కాటుకు గురైంది. తోటి కూలీలు వెంటనే ఆమెను సీతానగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. పని ప్రదేశాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని ఎపిఒ సత్యవతి తెలిపారు.

ఇకెవైసి చేయించుకోవాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

రేషన్ లబ్ధిదారులు వెంటనే ఇకెవైసి చేయించుకోవాలని సిఎస్‌డిటి ఎస్ఎస్ఎస్.రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఇకెవైసి చేయించుకోని రేషన్ లబ్ధిదారులు వెంటనే రేషన్ దుకాణాలకు వెళ్లి చేయించుకోవాలన్నారు. ఆధార్ కార్డు, పాత రేషన్ కార్డులను తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. ఇకెవైసి ప్రక్రియను జూన్ వరకు పొడిగించారన్న వదంతులు నమ్మరాదన్నారు.

ప్రమాదాలు నివారణకు కార్యాచరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, వీటి నివారణకు తగిన కార్యాచరణ తీసుకోవాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రహదారి భద్రత సంఘం సమావేశంలో ఎస్‌పి డి.నరసింహకిశోర్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, వీటిలో మరణాల సంఖ్య కూడా ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. జాతీయ, రాష్ట్ర, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ అధికారులు రహదారుల ప్రమాద విషయాల్లో దృష్టి సారించాలని చెప్పారు. ప్రమాదాల సంఖ్యను, తీవ్రతను తగ్గించడానికి కార్యాచరణ రూపొందించాలని సూచించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు అమలు కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. జాతీయ రహదారిపై లైటింగ్ ఏర్పాటుకు మూడు నెలల సమయం ఎందుకని ప్రశ్నించారు. టెండర్లతో సంబంధం లేకుండా అత్యవసరంగా పనులు పూర్తి చేయడానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలన్నారు. అందుకు సంబంధిత అధికారుల పరిధిలో ఉన్న ఆర్థిక అనుమతులను అనుసరించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాల తీవ్రతను జాతీయ రహదారుల ఉన్నతాధికారులకు తెలియచేయడంతో పాటు ఇప్పటి వరకు ఏం చర్యలు తీసుకున్నారో నివేదికను వెంటనే అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఐరాడ్ యాప్ సంబంధిత శాఖల అధికారులందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. రాష్ట్ర రహదారుల టోల్ ధరలు జాతీయ రహదారులతో సమానంగా ఉన్నాయని, కాని భద్రతా ప్రమాణాలు ఆ స్థాయిలో లేవన్నారు. రహదారి అభివృద్ధి సంస్థ అధికారులు తనిఖీలు చేయాలని, ఆదాయం మాత్రమే లక్ష్యంగా పనిచేస్తున్న ఏజెన్సీస్ సరైన ప్రమాణాలు పాటించని వారికి నోటీసులు ఇవ్వాలన్నారు. సమర్ధవంతంగా నిర్వహణ, మరమ్మత్తులు చేపట్టేందుకు జవాబుదారీతనాన్ని కలిగి ఉండాలన్నారు. నిర్లక్ష్యంగా ఉన్న కాంట్రాక్టర్లకు జరిమానాలు విధించాలన్నారు. నగరంలో వేగ పరిమితి (స్పీడ్ లిమిట్) పెట్టాలని, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేయాలని, హెల్మెట్ లేని వారికి జరిమానాలు విధించాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగిన సమయంలో గోల్డెన్ అవర్స్‌లో ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని, ఈ మేరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రమాదా సూచికలను ఏర్పాటు చేయడం వల్ల చాలా వరకూ ప్రమాదాలను తగ్గించే అవకాశం ఉందన్నారు. వ్యవస్థలను లోపాలను గుర్తించి వాటిని అధిగమించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్‌పి నరసింహకిశోర్ మాట్లాడుతూ గడచిన మూడు నెలల్లో ప్రమాదాలు, మరణాలు రెట్టింపు అయ్యాయని చెప్పారు. ఆర్‌టిసి బస్సుల వల్ల ప్రమాదాలు తగ్గాయని, కానీ నాలుగు చక్రాల (ఫోర్ వీలర్స్) వాహనాల వల్ల పెరిగాయన్నారు. త్రీ టౌన్ పరిధిలో ఉన్న ప్రాంతాలలో ప్రమాద మరణాలు అధికమయ్యాయని, గామన్ బ్రిడ్జ్ నుంచి జీరో పాయింట్ వరకు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. జాతీయ రహదారిపై లైటింగ్ సమస్య ఉందని, రహదారుల పనులు చేపట్టినప్పుడు పోలీసు శాఖకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. రవాణా శాఖ, పోలీసు శాఖ, ఇతర సమన్వయ శాఖల అధికారులు మల్టీ డిసిప్లినరీ బృందాలుగా ఏర్పడి సంయుక్తంగా తనిఖీలు చేపట్టాలన్నారు. నగర పరిధిలో హెల్మెట్ ధరించనవసరం లేదనేది కేవలం అపోహ మాత్రమేనని, అలాంటి వెసులుబాటు ఏదీ చట్టంలో లేదని చెప్పారు. అవగాహన, ఇంజినీరింగ్ లోపాలు అధిగమించడం, ప్రణాళికలు అమలు చేయడం ద్వారా ప్రమాద నివారణ సాధ్యం అవుతుందన్నారు.

మంత్రి దుర్గేష్‌కు అరుదైన గౌరవం



ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు కేంద్రం నుంచి అరుదైన గౌరవం దక్కింది. వియత్నాంలోని హొచిమిన్హ్ నగరంలో మే 1 నుంచి 6వరకూ జరగబోయే బౌద్ధ ధార్మిక కార్యక్రమానికి దేశం నుంచి బుద్ధ భగవానుని పవిత్ర అవశేషాలను (కపిల్వాస్తు అవశేషాలు) ప్రదర్శించే నిర్వహణా బాధ్యతలను మంత్రి కందుల దుర్గేష్‌కు అప్పగిస్తూ కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు పేరుతో పిఎంఒ నుంచి ఉత్తర్వులు అందాయి. ఈ నేపథ్యంలో వియత్నాం ప్రభుత్వ అభ్యర్థన మేరకు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నేతత్వంలో భారత ప్రభుత్వం దేశంలోని వివిధ ప్రాంతాల్లో భద్రపరిచిన బుద్ధుడి పవిత్ర అస్థికలు, అవశేషాలను పటిష్ట భద్రత నడుమ న్యూఢిల్లీ నుంచి భారత వైమానిక దళానికి చెందిన ప్రత్యేక హెర్క్యులస్ ఎయిర్ క్రాఫ్ట్‌లో తీసుకెళ్లనున్నారు. బౌద్ధ మత అనుచరులు ఎంతో పవిత్రంగా భావించే బుద్ధ భగవానుడి అవశేషాలను బౌద్ధమత అనుచరుల సందర్శనార్థం వియత్నాంలోని హొచిమిన్హ్ నగరంలో ప్రదర్శించనుంది. తద్వారా వియత్నాం, భారతదేశ బౌద్ధ సమాజాలు, ప్రజల మధ్య దీర్ఘకాలిక, స్నేహపూర్వక సంబంధాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. బౌద్ధ మతం పరిఢవిల్లిన భారత నేల నుంచి తీసుకెళ్లిన బుద్ధుడి పవిత్ర అవశేషాలను ప్రదర్శన తర్వాత మంత్రుల బృందం భారత్ తరలించనుంది. పిఎంఒ ఆదేశాల మేరకు మంత్రి కందుల దుర్గేష్ బుధవారం సాయంత్రం న్యూఢిల్లీ వెళ్లనున్నారు.



ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ మిడియం బాబూరావు

శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలి

వేసవి శిక్షణా శిబిరంలో మాజీ ఎంపీ మిడియం బాబూరావు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం


పౌరులు అందరూ శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలని మాజీ ఎంపీ మిడియం బాబూరావు అన్నారు. జెవివి ఆధ్వర్యంలో టౌన్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. జెవివి జిల్లా అధ్యక్షులు కె.భీమయ్య అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ సభలో ఆయన మాట్లాడారు. జీవ పరిణామ క్రమంలో మానవుని యొక్క ప్రశ్నించే తత్వం, తాత్విక ఆలోచనలే అభివృద్ధికి పునాది వేశాయన్నారు. మానవ జీవితంలో సైన్స్ ప్రాధాన్యతను వివరించారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలంటే సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని తెలిపారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.రవిబాబు మాట్లాడుతూ శిక్షణా శిబిరంలో కాలిగ్రఫీ, సైన్స్ ప్రయోగాలు చేయడం, శాస్త్రవేత్తలు, స్వాతంత్రోద్యమ నాయకులు, సంఘసంస్కర్తలు గురించి తెలుసుకోవడం, మాట్లాడడం, ఏకపాత్రాభినయం, ఆనంద గణితం, స్పోకెన్ ఇంగ్లీష్, తెలుగు కథలు చెప్పడం, చెప్పించడం, చదివించడం, ఓరుగామి, జానపద, దేశభక్తి గీతాలు, నృత్యం, పర్యావరణం, పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం.. తదితర అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. ఆరో తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొలిరోజు పిల్లలకు కథారచన గురించి ఎం.మల్లికార్జునరావు, బాలల గేయాల గురించి వై.ఫైడియ్య, స్పోకెన్ ఇంగ్లీష్ చెక్క తాతారావు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఎం.మల్లికార్జునరావు, కోశాధికారి జి.తాతారావు, చెక్క తాతారావు, సిహెచ్ శ్రీరాములు, గోపాల్, హెచ్ఎం ఎ.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం చంద్రవరం గ్రామంలో బుధవారం ఆర్‌డిఎస్ఎస్ వర్క్స్ కొత్త లైన్ల నిమిత్తం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు చంద్రవరం గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిపేస్తామని మండల విద్యుత్ శాఖ అధికారి ఎస్.త్రిమూర్తులు తెలిపారు. వినియోగదారులందరూ సహకరించాలని కోరారు. గౌరిపల్లి, మల్లవరం, చంద్రవరం గ్రామాలకు త్రీఫేస్ సరఫరా ఉదయం 4 గంటల నుంచి 8 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి అందిస్తామన్నారు.

కార్టూ'నిజం'



మేడేను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - నల్లజర్ల

మేడేను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు కొక్కిరిపాటి వెంకట్రావు పిలుపునిచ్చారు. మంగళవారం దూబచర్ల, పుల్లలపాడు, గంటవారిగూడెం గ్రామాల్లోని పలు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులను కలుసుకుని మేడే ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ నల్లజర్ల మండలంలో ప్రతి గ్రామంలోనూ సిఐటియు జెండాను మేడే సందర్భంగా ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్మిక, కర్షక ఐక్యత చాటే విధంగా మేడే సభలు, సదస్సులు జరపాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తుందని విమర్శించారు. పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మికచట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా కుదించడం దుర్మార్గమన్నారు. దీనికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వీరంకి నాగు, స్నేహ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వీర్ల శేషగిరి, డి.చంద్రగిరి, చిల్లపర్తి శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ రాయితీ గడువు నేటితో పూర్తి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాష్ట్ర ప్రభుత్వము 5శాతం రిబేటుతో ఇంటి, ఖాళీ స్థలాల పన్ను చెల్లింపు గడువు బుధవారంతో ముగుస్తుందని, పన్ను చెల్లింపు దారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ కేతన్‌గార్గ్ తెలిపారు. స్థానిక సంస్థలకు ప్రధాన ఆదాయవనరైన ఆస్తిపన్నుకు సంబంధించి 2025-26 సంవత్సరము పన్ను ఏకమొత్తముగా చెల్లించిన వారికి 5శాతం రిబేట్ కల్పిస్తూ అవకాశం ఇచ్చిందన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

టిడిపి కానూరు అధ్యక్షునిగా ముళ్లపూడి

ప్రజాశక్తి - పెరవలి

టిడిపి కానూరు గ్రామ అధ్యక్షునిగా ముళ్లపూడి రాజేంద్రప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్‌ఎ బూరుగుపల్లి శేషారావు ఆదేశాల మేరకు కానూరు గ్రామ కమిటీ ఎన్నిక సీనియర్ నాయకులు వాకలపూడి వీర్రాజు అధ్యక్షతన మంగళవారం జరిగింది. అధ్యక్షునిగా ముళ్లపూడి రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షునిగా యడ్ల కృష్ణమూర్తి, కార్యదర్శిగా కారింకి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా జన్ని శ్రీనివాసు, గంధం దుర్గాబాబ్జి, కాసాని లక్ష్మి, సాధనాల చిన్న ప్రసాద్, భావన భాను పాల్గొన్నారు.

భవిష్యత్‌లో ఎఐ కీలకం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఎఐ) కీలకం కానుందని జర్మనీకి చెందిన ల్‌టిఐ మైండ్‌ట్రీ టెక్నాలజీ ఎవాంజలిస్ట్ సీనియర్ రీజినల్ డైరెక్టర్ శామ్యూల్ గల్లా అన్నారు. ఆర్ట్స్ కళాశాల వాణిజ్య, నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో 'ఈ-కామర్స్ మరియు డిజిటల్ ఎకానమీలో కీత్రిమ మేధస్సు భవిష్యత్తు' అనే అంశంపై ఒక రోజు అంతర్జాతీయ ఎక్స్‌స్టెన్షన్ ఉపన్యాసం బుధవారం జరిగింది. ముఖ్యవక్తగా శామ్యూల్ హాజరై మాట్లాడారు. భవిష్యత్తులో ఎఐ పాత్ర, ఈ-కామర్స్, డిజిటల్ ఎకానమీపై విలువైన సమాచారాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, చైర్మన్ డాక్టర్ రామచంద్ర కృత్రిమ మేధస్సు ప్రాధాన్యతను వివరించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామమూర్తి, ఈ-కామర్స్ ప్రాముఖ్యతను గుర్తు చేశారు. కో-ఆర్డినేటర్లు డాక్టర్ పివివి.సత్యనారాయణ, డాక్టర్ ఎ.ఎ.అన్నపూర్ణ, డాక్టర్ బి.ప్రతిమ మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ పి.సునంద, వి.రమేష్‌కృష్ణ, బి.సుజాత, డి.బి.శంకర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తాగు నీటి సమస్య పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లిలో తాగునీటి పరిష్కారమే తన లక్ష్యమని ఎంపిపి కెవికె దుర్గారావు అన్నారు. దేవరపల్లి గ్రామంలో యాదవోలు రోడ్డులో ఏర్పాటు చేసిన బోరు ట్రైల్ రన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెజిఎం ఫండ్స్ నుంచి రూ.30 లక్షలు, మండల పరిషత్ నుంచి రూ.15 లక్షల నిధులతో ఈ బోరును ఏర్పాటు చేశామన్నారు. త్వరలోనే శెట్టి బలిజపేట, మూడు బొమ్మల సెంటర్ సిపిఎం కాలనీ, పల్లంట రోడ్డులో ఉన్న ప్రజలకు త్వరలో తాగునీరు అందుబాటులోకి వస్తుందన్నారు. గతంలో అచియ్యపాలెం రోడ్డులో ఏర్పాటు చేసిన బోరుకు రూ.50 లక్షలు వరకు నిధులు ఖర్చు చేశామన్నారు. అలాగే మండలంలోని అన్ని పంచాయతీలకు మండల పరిషత్ నిధుల నుంచి రూ.25 లక్షల అందించామన్నారు.

భూసార పరీక్షలు నిర్వహించాలి

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలో కోతలు పూర్తయ్యాయి, వ్యవసాయ భూములన్నీ ఖాళీగా ఉన్నాయని, వెంటనే వ్యవసాయ శాఖ మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు నిర్వహించాలని రైతులు కోరతున్నారు. అలాగే పచ్చిరొట్ట విత్తనాలు సబ్సిడీపై ఇవ్వాలని కోరుతున్నారు.

పారిశ్రామిక అభివృద్ధే లక్ష్యం



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, అధికారులు

ప్రజాశక్తి - అమలాపురం

ప్రతి కుటుంబంలో స్థానికంగా కొబ్బరి కోకో పారిశ్రామికవేత్త ఉండాలనేది ప్రభుత్వ దార్శనికతని, వేగ వంతమైన పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యంగా ఔత్సాహిక పారి శ్రామిక వేత్తలను ప్రోత్స హించా లని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సూచిం చారు. స్థానిక కలెక్టరేట్ నందు 14వ జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంకలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. 13 వ డిఐపిసి లో తీర్మానించిన అంశాలపై తీసుకున్న చర్యలను పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పికెపి.ప్రసాద్ కమిటీ సభ్యులకు వివరించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉపాధి కల్పన, విశ్వకర్మ యోజన ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లు, బడుగు వికాసం ఎంఎస్ఎంఇ, కోకో పర్మంటేషన్ వంటి పథకాలను సద్విని యోగం చేసుకునేలా యువతకు అవగాహన కల్పించాలన్నారు. వివిధ పథకాల కింద ఏర్పాటైన పారిశ్రామిక యూనిట్ల ప్రస్తుత పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు, వాటి నిర్వహణలో ఏవైనా ఇబ్బందులుంటే చక్కదిద్ది పురోగతి దిశగా నడిపించాలని సూచించారు. ఉపాధికి ఊతం, ఉన్నతికి మార్గమైన క్లస్టర్ డెవలప్మెంట్ పరిశ్రమలు స్థాపన, స్వయం ఉపాధితో పాటు మరో పది మందికి ఉపాధి చూపడానికి జీవితంలో ఉన్నతికి చేరుకోవడానికి ఎంఎస్ఎంఇలు దోహద పడతాయన్నారు. స్వయం ఉపాధి చూపడం సమగ్ర అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో క్రెడిట్ లింక్‌తో పాటు రాయితీని కల్పించి పారిశ్రామికంగా ఉపాధి కల్పన పరంగా ప్రగతి సాధించాలన్నారు. వివిధ పరిశ్రమల అనుమతుల కోసం నిర్దేశించిన ఏకగవాక్ష విధానం లో 1721 దరఖాస్తులులాగా 1656 అనుమతించగా, 61 దరఖాస్తులు వివిధ కారణాల మూలంగా తిరస్కరించబడ్డాయని తెలిపారు . ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా 6902 దరఖాస్తులు వచ్చాయని దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా ఎంఎస్ఎంఇ యూనిట్ల స్థాపన రాయితీలతో సంబంధించిన 34 దరఖాస్తు రాగా వీటి మంజూరుకు ప్రతిపాదించిన రూ.కోటి 61 లక్షలు కమిటీ సభ్యులు అనుమతితో కలెక్టర్ ఆమోద ముద్ర వేశారు. స్థానికంగా రైతాంగానికి కోకో గింజల ఫర్మెంటేషన్ ప్రక్రియ నిర్వహించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటూ గింజల తయారీలో నాణ్యత ను కోల్పోతున్న దష్ట్యా కోనసీమ జిల్లాలో కోకో ఫర్మెంటేషన్ కేంద్రాన్ని నాణ్యమైన కోకో గింజలు తయారీకై ప్రాచుర్యం పొందిన కంపెనీతో నెల కొల్పేందుకు వివిధ కంపెనీలు నుండి ప్రతిపాదనలు కోరామని ఆ దిశగా 'మండే తేజ్' ఇంటర్నేషనల్ సంస్థ ముందుకు వచ్చి డిపిఆర్ ను సమర్పించిందన్నారు. అదే విధంగా కంపెనీ ప్రతినిధి నితిన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అనువైన రకాలు సాగు, కోకో లో కాయ కోత అనంతర యాజమాన్య పద్ధతులు నాణ్యత ప్రమాణాలు ప్రాముఖ్య తను విశదీకరించారు. పర్మంటేషన్ కేంద్రాన్ని ఆపరేషన్ నిర్వహణ ఖర్చులు కలిపి డిపిఆర్ ను పునరుద్ధరించాలని ఆయన సూచించారు. రైతాంగం ఎంతో కష్టపడి పండించిన కోకో గింజలను గిట్టుబాటు ధరలకు కొను గోలు చేయాలని కొనుగోలు దారులైన విజయ్ కుమార్ కు సూచించారు. ఉద్యాన పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ తో కూడిన బృందం మే రెండో వారంలో ఎక్స్పోజర్ విజిట్ కై కేరళ వెళ్లి కొబ్బరి ఆదారిత పరిశ్రమలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదికలను రూపొందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ఏడి శివరాం ప్రసాద్, డిఆర్‌డిఎ పీడీ జై చంద్ర గాంధీ ఉద్యాన అధికారి బివి.రమణ ఎల్‌డి ఎం.కేశవవర్మ, కృషి వల కొబ్బరి రైతుల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు అడ్డాల గోపాలకృష్ణ, రైతు ఉత్ప త్తిదారుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జలవనరుల అభివృద్ధి కీలకం

నీటి తీరువా వసూళ్ల ప్రాజెక్టులకు ప్రాణం, జల వనరుల అభివృద్ధికి కీలకమని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి భూ పరిపాలన కార్యదర్శి ఎన్.ప్రభాకర్ రెడ్డిలు అమరావతి నుంచి 26 జిల్లాల కలెక్టర్లు, జెసిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిఒ నెంబర్ 30 ప్రకారం భూములకు క్రమబద్ధీకరణ చట్టం- 2025 అమలు తీరు, అందరికీ గహాలు, ఎఫ్ ఎ క్యూ వర్క్ షాపుల నిర్వహణ నీటి తీరువా వసూళ్ల అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ నిరుపేదలకు భూముల క్రమబద్ధీకరణ చట్టం 2025 ప్రకారం అభ్యంతరాలు లేని ప్రభుత్వ ఆక్రమిత భూములలో నివాసం ఏర్పరచుకున్న పేదలకు ప్రభుత్వం సువర్ణ అవకాశాన్ని కల్పించిందన్నారు. 150 గజాల వరకు ఆక్రమించుకుని నివాసం పొందుతున్న వారికి ఎటువంటి రుసుములు లేకుండా ఉచితంగా క్రమబద్ధీకరించడం జరుగుతుందన్నారు. ఆ పైబడి విస్తీర్ణాలు కలిగిన వారికి రుసుములు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ ఏడాది డిసెంబరు 31వ తేదీ లోపు సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ఇప్పటి వరకు ప్రభుత్వ పరంగా నివేశన స్థలాలు గృహాలు పొందని నిరుపేదలకు అందరికీ ఇల్లు అనే ప్రభుత్వ పథకం మరొక వరంగా మారిందన్నారు. రెవెన్యూ అంశాల పట్ల సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకుని వారం వారం ఆశించిన పురోగతిని సాధించాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలను గుర్తించి భద్రతకై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. హౌస్ ఓల్డ్ డేటా రేషన్ కార్డ్ డేటా ఆధారంగా సచివాలయ స్థాయిలో నిరుపేదలను గుర్తించి ఇప్పటివరకు ప్రభుత్వ పరంగా ఎటువంటి నివేశన స్థలం లేదా గహం మంజూరు కానీ వారిని గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన అందరికీ ఇల్లు పథకంలో నివేశన స్థలాలు గ్రామాలలో 3 సెంట్లు పట్టణాల్లో 2 సెంట్లు మహిళల పేరుతో కేటాయించాలన్నారు. అర్హత కలిగిన వ్యక్తికి జీవితంలో ఒక్కసారి మాత్రమే ఇంటి స్థలం లేదా ఇల్లు పొందేందుకు అర్హుడన్నారు. పట్టా ఇచ్చిన రెండేళ్లలోగా ఇంటిని లబ్దిదారు నిర్మించుకోవాలన్నారు. గతంలో స్థలాలు ప్రభుత్వ పరంగా మంజూరు చేసి ఇప్పటి వరకు వినియోగించుకొని లబ్ధిదారులను గుర్తించి వారి హక్కులు రద్దు చేస్తూ వాటిని అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయడం చేయాలన్నారు. నిజమైన లబ్ధిదారులకు మాత్రమే లబ్ధిని చేకూర్చాలని ఆయన స్పష్టం చేశారు. తెల్లరేషన్ కార్డు కలిగి ఉండాలని, ఏపీలో ఎక్కడా సొంత ఇల్లు, స్థలం కలిగి ఉండకూడదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎలాంటి ఇంటి స్థలం పొంది ఉండకూడదన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హౌసింగ్ స్కీంలలో దేనిలోనూ లబ్ది పొంది ఉండకూడదన్నారు. నీటి తీరువా పన్నును అత్యధిక ప్రాధాన్యతతో వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. నీటి తీరువా వసూళ్లను మొదటిసారిగా ఆన్లైన్ చేయడం జరిగిందని ఆన్లైన్ ప్రక్రియలో ఉన్న సాంకేతిక ఇబ్బందులను పరిష్కరిస్తారని అన్నారు. కొత్తగా ఆయకట్టు ఏర్పడినట్లయితే వాటికి కూడా డిమాండ్ నోటీసులను అందిస్తూ పూర్తిస్థాయిలో నీటి తీరువా వసూళ్లు చేపట్టాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు రీ సర్వే గ్రామాల డేటా ఎంట్రీ ప్రక్రియను పూర్తిచేసి తుది నోటిఫికేషన్ జారీ చేయాలని అన్నారు. 157 గ్రామాల డిఎల్ఆర్, పిఎల్ఆర్ వెబ్ ల్యాండ్ డేటా ఎంట్రీ ప్రక్రియను మూడు రోజులలో పూర్తి చేయాలన్నారు. చిట్ట చివరి నిరుపేద లబ్ధిదారునీ వరకు నివేశన స్థలాలు కేటాయింపు సంపూర్ణంగా చేపట్టాలని అన్నారు. ఆక్రమిత భూములు గుర్తింపును పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది, గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది సహకారంతో చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, డిఆర్ఒ బిఎల్ఎన్.రాజకుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కె.ప్రభాకర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

హత్య కేసులో నలుగురు అరెస్టు

ప్రజాశక్తి - కాకినాడ

నగరంలోని సినిమా రోడ్డుకు చెందిన మీసాల గౌతం హత్య కేసులో పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి మనీష్ దేవరాజ్ పాటిల్ ఈ కేసు వివరాలను వెల్లడించారు. మీసాల గౌతమ్ నెల రోజుల నుంచి తను ప్రేమించిన అమ్మాయి ఇంటి వద్ద రేచర్ల పేటలో ఉంటూ అక్కడ నుంచి తన ఆటోలో రొయ్యల కంపెనీలో పని చేసే వారిని ప్రతిరోజు విధులకు తీసుకెళ్లి తీసుకువస్తుంటారన్నారు. శనివారం ఉదయం ఏడు గంటల సమయంలో గౌతం తన ఆటో దగ్గరికి వెళు ండగా ప్రకాష్ కిళ్లీ కొట్టు దగ్గరకు వెళ్లేసరికి అతని స్నేహితులైన యాదాల దుర్గాప్రసాద్, యాదాల నవీన్‌కుమార్, మహమ్మద్ సందాని, షేక్ ఇమ్రాన్ అతనిని ఆపి మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వమని అడిగారు. తన వద్ద డబ్బులు లేవని సమాధానం ఇచ్చాడు. దీంతో వారు గౌతమ్‌తో ఘర్షణకు దిగారు. ఆ పక్కనే ఉన్న కాంక్రీట్ సిమెంట్ రాళ్లతో గౌతమ్ దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. దీంతో అతనిని జిజిహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో అదేరోజు మృతి చెందారని తెలిపారు. దీనిపై నమోదైన కేసులో పరారైన నలుగురిని టూ టౌన్ పోలీసులు మంగళవారం కోటిపల్లి రైల్వే బ్రిడ్జి సమీపంలో ఉన్నట్లు వచ్చిన సమాచారంతో వెళ్లి అరెస్టు చేశారని తెలిపారు. ఈ సమావేశంలో టూటౌన్ సిఐ ఎం.అప్పలనాయుడు, ఎస్ఐ వికిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.

చోరీకి పాల్పడిన వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

స్థానిక శివాలయంలో వెండి విగ్రహాలు చోరీకి యత్నించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..దుర్గాడ గ్రామానికి చెందిన పసుపులేటి శివాజీ మంగళవారం తెల్లవారుజామున స్థానిక శివాలయంలో దేవుని వెండి విగ్రహాలు చోరీ చేసేందుకు యత్నించాడు. శివాలయంలో అలికిడి రావడంతో చుట్టుపక్కల వారు చూశారు. దీంతో విగ్రహాలతో పారిపోతున్న శివాజీని స్థానికుల పట్టుకుని పోలీసులకు అప్పగించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని చెందుర్తి జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళకి గాయాలయ్యాయి. పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం.. చెందుర్తికి చెందిన కాళ్ళ కాంతం ఉపాధి హామీ పనికి వెళ్లేందుకు జాతీయ రహదారిని దాటుతుండగా కొత్తచెరువు సమీపంలో మహిళను లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమెకు గాయలు కావడంతో ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడనుండి మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వేసవిలో తాగునీటి సమస్యను అధిగమించెందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ముమ్మిడివరం ఎంపిపి కోలా గంగాభవాని సూచించారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలు నందు మంగళవారం ఎంపిపి గంగా భవాని అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధశాఖల పని తీరును సమీక్షించారు. మారుముల గ్రామాలకు సైతం తాగునీరు సరఫరా సక్రమంగా జరిగేలా అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ఎక్కడ తాగునిటీ ఎద్దడి తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. అయినా పురం ఎంపిటిసి సభ్యుడు మట్టపర్తి సురేష్ సంబంధిత శాఖ అధికారి నిర్వాకంతో సిఎస్ఆర్ నిధులతో వాటర్ ట్యాంక్ నిర్మించి ప్రారంభోత్సవం జరిగినా పైపు లైనులకు వాల్వ్‌లు, ట్యాప్‌లు లేకపోవడంతో ట్యాంక్ నిరూపయోగంగా మరిందని సంబందిత ఎఇ నానాజీరావుపై మండిపడ్డారు. పంచాయతి రాజ్ పర్యావేక్షణ లో రూ.33 కోట్లతో చేపట్టిన 33 సిసి రోడ్ల పనులకు 26 పనులు పూర్తి చేసినట్లు, మిగిలిన పనులు వివిధ దశల్లో ఉన్నాయని, అలాగే మండల పరిషత్ నిధులతో రూ.90 లక్షల వ్యయంతో 71 పనులు చేపట్టగా 51 పనులు పూర్తి చేసినట్లు, మిగిలిన పనులు వివిధ దశల్లో ఉన్నట్లు ఇన్‌ఛార్జ్ డిఇ శ్రీనివాస్ తెలిపారు. దీనిపై ఎంపిటిసి సభ్యుడు, వైస్ ఎంపిపి సురేష్ మాట్లాడుతూ గౌరవ సభ్యులకు తెలపకుండా పనులు చేపట్టడం పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సమావేశం నుంచి వాక్ అవుట్ చేశారు. మండల విద్యా శాఖధికారి ఉదయ భాస్కర్ నూతన విద్యా విధానంలో అమలౌతున్న ప్రగతిని, మండలం లో ఐదు మోడల్ పాఠశాలల ప్రగతిని వివరించారు. శేరిలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిణి భవ్య కేంద్ర, రాష్ట్రాలు అమలు చేస్తున్న పలు ఆరోగ్య పథకాలతో పాటు ప్రస్తుతం 63 మెడికల్ టెస్టులు, 130 రకాల మందులు అంది స్తున్నామని వివరించారు. గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇల్లు నిర్మించుకునేందుకు అర్హులైన వారి నుంచి 495 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ సమావేశం లో జడ్‌పిటిసి సభ్యుడు కుడిపూడి శివ శంకర రావు, ఎంపిడిఒ టిఎస్.వెంకటా చార్య, ఇఒపిఆర్‌డి లక్ష్మి కళ్యాణి లతో పాటు పంచాయతీ కార్యదర్శులు, సర్పం చులు, ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పహల్గామ్ ఘటనపై కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాశక్తి - యానాం

కాశ్మీర్లో పహల్గామ్ ఘటనను నిరసిస్తూ మంగళవారం రాత్రి యానాం వర్తక సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి మతులకు నివాళులర్పించారు. స్థానిక కె.జంక్షన్ నుంచి ఆర్ఎఒ కార్యాలయం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఐ కార్యక్రమంలో వర్తక సంఘం ప్రతినిధులు నల్లా వెంకన్న, మాజేటి సత్యభాస్కర్, కాపగంటి గోపాలకృష్ణ, మల్లాడి విష్ణు, మంచాల సత్యసాయి కుమార్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు

కుట్టు శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మహిళల స్వయం ఉపాధికి కుట్టు శిక్షణ ఎంతో దోహదం చేస్తుందని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని నడిమిలంక గ్రామంలో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించెందుకు ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని ఎంఎల్ఎ సుబ్బరాజు రిబ్బన్ కట్ చేసి మంగళవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమాన్ని దష్టిలో ఉంచుకుని నియోజకవర్గానికి 10 టైలరింగ్ కుట్టు మిషన్ సెంటర్లను మంజూరు చేసిందని, మహిళలు టైలరింగ్ లో శిక్షణ పొంది స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళలు ఎంఎల్ఎ సుబ్బరాజును దుస్సాలువ కప్పి, పుష్పగుచ్చాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చెల్లి అశోక్, నాగిడి నాగేశ్వర రావు, గొలకోటి దొరబాబు, దొమ్మేటి రమణ కుమార్, ములపర్తి బాలకృష్ణ, గొల్లపల్లి గోపి, అడబాల సతీష్ కుమార్, కాశి రామచంద్రరావు, దివి మహాలక్ష్మి, మెండి కమల, కుడిపూడి మల్లేశ్వరి, కుట్టు శిక్షణ నియోజకవర్గ కోఆర్డినేటర్ కె.గంగాధర్, వార్డు వెల్ఫేర్ సెక్రెటరీ, పల్లెపాలెం సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న మెప్మా అధికారిణి ఒ.మంగా దేవి, కమిషనర్ రవివర్మ

మహిళల ఆర్థిక ప్రగతికి మెప్మా బజార్లు దోహదం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక ప్రగతికి మెప్మా అర్బన్ బజార్లు దోహదం చేస్తాయని జిల్లా మెప్మా అధికారిణి ఒ.మంగాదేవి పేర్కొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్ బజార్‌ను మంగళవారం జిల్లా అధికారిణి మంగాదేవితో పాటు నగర పంచాయతీ కమిషన్ రవివర్మ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేసి, మెప్మా లోని స్వయం సహాయక సంఘాల సభ్యులు చేతి వృత్తులలో తయారు చేసిన ఉత్పత్తులను అర్బన్ బజార్ ద్వారా విక్రయిస్తారన్నారు. స్వయం సంఘాల మహిళల ఆర్థిక అవసరాలకు అనుగుణమైన ఉత్పత్తులను తయారు చేయటం ద్వారా మంచి లాభాలను సాధించవచ్చునన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్ లో చీరలు, పంజాబీ డ్రెస్సులు, పచ్చళ్ళు, తినుబండారాలు, జ్యూట్ బ్యాగులు, ఫ్లవర్ వాజ్‌లు, కొవ్వొత్తులు, పేపర్ ప్లేట్లు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్ తదితర స్టాల్స్ ను తిలకించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ములపర్తి బాలకష్ణ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ ఎస్.భాస్కర్ కోఆర్డనేటర్ రాజేశ్వరి, డిఆర్‌పి శ్రీనివాస్, ఆర్‌పిలు, నగర పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎంఎల్ఎ చిట్టబ్బాయి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, కుటుంబ సభ్యులు

మాజీ ఎంఎల్ఎ చిట్టబ్బాయికి ఘన నివాళి

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం మాజీ ఎంఎల్ఎ, వైసిపి ఉమ్మడి మాజీ జిల్లా అధ్యక్షులు కుడిపూడి చిట్టిబ్బాయి 4వ వర్ధంతి కార్యక్రమం అమలాపురం హై స్కూల్ సెంటర్ వద్ద నిర్వహించారు. అనంతరం గడియార స్తంభం సెంటర్ లో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆయన కుటుంబ సభ్యుల ర్యాలీగా వచ్చి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వైసిపి అమలాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి అన్ని వర్గాల మన్ననలు పొందిన ఏకైక వ్యక్తి చిట్టబ్బాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కుడిపూడి సూర్యనారాయణరావు, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి దేవి, రెడ్డి సత్య నాగేంద్ర మణి, చిట్టబ్బాయి కుమారుడు భరత్ భూషణ్ , కోడలు శైలజ, వైసిపి నాయకులు పీకే.రావు, కుడిపూడి భాగ్యలక్ష్మి, నల్లా విష్ణు, ఒంటెద్దు వెంకన్న నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఒఆర్ఎస్ ప్యాకెట్లపై ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న సిహెచ్ఒ

ఉపాధి కూలీలకు ఒఆర్ఎస్ పంపిణీ

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట పిహెచ్‌సి పరిధిలో అన్ని గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీయ కూలీలకు ఒ ఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీతో పాటు వడదెబ్బ లక్షణాలకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించినట్లు సిహెచ్ఒ బి.అప్పారావు తెలిపారు. మాచవరం-1, 4 సచివాలయాలతో పాటు నందమూరి తొండవరం ప్రాంతాలలో ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశామన్నారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లు లీటర్ తాగునీటిలో కలిపి గంటకు గ్లాసు తాగుతూ నాలుగు గంటలలో పూర్తి చేయాలన్నారు. ఒఆర్ఎస్ అందుబాటులో లేకపోతే చేరెడు పంచదారలో చిటికెడు ఉప్పు కలిపి గ్లాసు నీరు తాగవచ్చన్నారు. అందుబాటులో ఉంటే కొబ్బరి బొండం తాగవచ్చని ఆఖరుకు గ్లాసుడు గంజినీరు కూడా తాగవచ్చని చేసి చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ కృష్ణ, పిహెచ్ఎన్ భూలక్ష్మి, హెచ్‌వి.శాంతకుమారి, ఎఎన్ఎం అజ్జమ్మ, ఎంపిహెచ్ఎ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న మాల మహానాడు నాయకులు

12న మహా రణభేరి కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక గడియారం స్థంభం సెంటర్‌లో మంగళవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మాలమహానాడు ఆధ్వర్యంలో మే 12 న కాకినాడ లో జరిగే మాలల మహా రణభేరి - చలో కాకినాడ కరపత్రం ఆవిష్కరించారు. ఇటీవల ప్రభుత్వం ఎస్‌సి వర్గీకరణ చేస్తూ ఆర్డినేన్స్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు గైడ్ లైన్స్‌కు వ్యతిరేకంగా చట్ట బద్ధత లేని డేటాతో ఒన్ మాన్ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా చేసిన ఎస్‌సి వర్గీకరణ చెల్లదని దీనికి నిరసన గా జరిగే సభకు మాలలు తరలి వచ్చి సభ ను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎంఎ కె.భీమారావు, పెయ్యల పరశురాముడు, పెనుమాల చిట్టి బాబు, మట్టా వెంకటరావు, కాశి వెంకటరావు, ములపర్తి సత్యనారాయణ, జల్లి శ్రీనివాసరావు, సాధనాల శ్రీను, నక్కా కృష్ణ, నాతి శ్రీను, కొంకి వెంకట బాబ్జి, కుంచే బాబులు, ఊటాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒఎన్‌జిసి సహకారంతో తాగునీటి సరఫరా

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడి లంకలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న బొరుసు వారి వీధి, మేడిద వారి ఏరియా ప్రాంతాలకు ఒఎన్‌జిసి సహకారంతో టాంకర్ల ద్వారా తాగునీటిని సర్పంచ్ తెలగా రెడ్డి సూర్యప్రకాశరావు తెలిపారు ఒఎన్‌జిసి సమకూర్చిన రెండు ట్యాంకర్ల ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ ట్యాంకర్ల ద్వారా ప్రతిరోజు రెండు ట్రిప్పులకు 44 వేల లీటర్ల తాగునీటిని అందిస్తా మన్నారు. వేసవి పూర్తి అయ్యేవరకు తాగునీటిని అందిస్తామన్నారు.కార్య క్రమంలో కోలా సత్తిబాబు, తెల్లగారెడ్డి యేసు, స్థానికులు, ఒఎన్‌జిసి ఉద్యోగులు పాల్గొన్నారు.

మిరియాల కుటుంబ సభ్యులకు అభినందన

ప్రజాశక్తి - రావులపాలెం

పద్మశ్రీ అవార్డు గ్రహీత బుర్రకథ కళాకారుడు మిరియాల అప్పారావు కుటుంబ సభ్యులను రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో అభినందించారు. సోమవారం ఢిల్లీలో రాష్ట్రపతి భవన్ లో పద్మశ్రీ అవార్డు ప్రదానోత్సవంలో మిరియాల అప్పారావు కుమార్తె శ్రీదేవి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతులు మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకోవడం అభినందనీయమని అన్నారు. ప్రస్తుత కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం గ్రామంలో బుర్రకథ కళాకారుడు మిరియాల అప్పారావు కుటుంబం నివాసం ఉంటోంది.

సిపిఐ మండల మహాసభ

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రమైన ఆలమూరులో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ వి.శ్యామ్ అధ్యక్షతన సమతా కార్యాలయం నందు సిపిఐ మండల శాఖ మహాసభ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు దేగా ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ పార్టీలు స్థిరంగా కొనసాగాలంటే నూతన సభ్యత్వాలు ఎంతో అవసరమన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సత్తిబాబు, కొత్తపేట నియోజకవర్గ కార్యదర్శి కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ ఎనీమియాపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

సికెల్ సెల్ ఎనీమియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సూచించారు. లూటుకుర్రు పిహెచ్‌సి ఆధ్వర్యంలో మంగళవారం పాశర్లపూడిలో సర్పంచ్ కొనుకు ప్రేమజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో అవగాహన కల్పించారు. అనంతరం ప్రజల నుంచి రక్త నమూనాలు సేకరించారు. సికిల్ సెల్ కణాలు శరీరములో రక్త కణాలు పరిమాణాలు తగ్గడానికి దారి తీయడముతో రక్తహీనత ఏర్పడుతుందన్నారు కళ్ళు పసుపు రంగులోకి మారడం, ఒళ్ళు నొప్పులు, కీళ్ల నొప్పులు ఈ వ్యాధి లక్షణాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.వాసు, మాజీ సర్పంచ్ కొనుకు నాగరాజు, ఎంపిహెచ్ఎస్.రాజేంద్ర బాబు, ఎల్‌టి.హరిశ్చంద్ర, హెల్త్ అసిస్టెంట్ కొమ్ముల సూర్యనారాయణ, ఎఎన్ఎంలు భూలక్ష్మి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో భారీ వర్షం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని గ్రామాలలో మంగళవారం రాత్రి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. దీంతో పల్లపు ప్రాంతాలన్నీ జలమయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు పొడిగా ఉండడంతో దాదాపు దాల్వా వరి నూర్పిడిలు 70 శాతం పైబడి పూర్తయ్యాయి. ఇప్పటికే హార్వెస్టర్ ద్వారా రైతులు వరి పంటను ఒబ్బిడి చేసుకుని ధాన్యాన్ని రోడ్లపై ఆరబెడుతున్నారు ఉన్నట్టుండి ఈదురు గాలులు తో భారీ వర్షం కురవడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. **రావులపాలెం:** అకాల వర్షం రైతులను ఆందోళనకు గురిచేసింది. ఆరుగాలం కష్టించి పండించిన వరిపంట చేతికందే సమయంలో అకాల వర్షం కారణంగా నేలకొరిగాయి. రైతులు వాతావరణం అనుకూలంగా ఉండటంతో కోతయంత్రాలతో పంటను కోసి చేలల్లోనే రాశులుగా పోశారు. వర్షానికి మండల కేంద్రం లో బస్టాండ్, మార్కెట్, రోడ్లు జలమయమయ్యాయి.

చిన్నారుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - ఆలమూరు

వేసవి కాలాన్ని దష్టిలో ఉంచుకొని అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలు, గర్భిణులు, బాలింతలు పట్ల పరిపూర్ణమైన జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్ అన్నారు. మండలంలోని జొన్నాడ నాగిరెడ్డి వీధిలో 184వ అంగన్వాడి సెంటర్ ను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ అంగన్‌వా కేంద్ర పరిధిలో ఎవరి పట్ల అజాగ్రత్త వహించవద్దన్నారు. పౌష్టికాహారం అందించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన వివరించారు. అలాగే పిల్లల ఆరోగ్యం పలు విషయాలను అంగన్‌వాడీ టీచర్ గెద్దాడ ఆదిలక్ష్మి, హెల్పర్ పద్మావతి ని ఆర్‌డిఒ శ్రీకర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ఎ.గజలక్ష్మి, సూపర్‌వైజర్ టిఎన్‌వి.నాగలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.